ప్రజాశక్తి

గురువారం 2 నవంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

కలెక్టర్‌ను సమస్యను వివరిస్తున్న నాయకులు, రైతులు

వరి పైరు ఎండుతోంది..

పొలాలకు వెంటనే నీళ్లివ్వండి

'జగనన్నకు చెబుదాం'లో కలెక్టర్‌కు రైతుల మొర

ప్రజాశక్తి-వేటపాలెం

'నీళ్లు లేక వరి పైరు ఎండిపోతోంది.. తక్షణం చేలకు నీళ్లు ఇవ్వండి..' అంటూ కొమ్మమూరు కాలువ ఆయకట్టు రైతులు కలెక్టర్ రంజిత్‌బాషాకు మొరపెట్టుకున్నారు. బుధవారం వేటపాలెం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో 'జగనన్నకి చెబుదాం' కార్యక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు కలెక్టర్‌తో మాట్లాడుతూ సంతరావూరు పెదగంజాం లాకుల కింద పది వేల ఎకరాలు వరి నాట్లు వేశామన్నారు. 25 రోజుల నుండి నీళ్లు లేక వరి పైరు ఎండుముఖం పట్టిందని వాపోయారు. రెండు రోజుల క్రితం అరకొరా సాగు నీరు వదిలి మరలా మూడు రోజుల్లో నీరు ఆపేస్తామని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ గుంటూరు జిల్లా కలెక్టర్‌తో బాపట్ల జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన మేర దిగువకు సాగునీటిని విడుదల చేయాలని కోరామన్నారు.

– '1985లో కారంచేడులో ▶ 2లో

కరువు కనిపించలేదట.!

- 28 మండలాల్లోనే కరువు ఉన్నట్లు నివేదిక
- ఖరీఫ్‌లో 35 మండలాల్లో లోటు వర్షపాతం
- జిల్లాను పూర్తిగా విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

పశ్చిమ ప్రాంతంలో ఎండిపోయిన మిరప పంట

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లా మొత్తం కరువు ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి కనిపించలేదు. వాస్తవ పరిస్థితులను పక్కనబెట్టి కంటితుడుపుగానే రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించినట్లు తెలుస్తోంది. వర్షాభావం ఇప్పటికీ కొనసాగుతోంది. ఖరీఫ్‌లోనే కాకుండా రబీలోనూ కరువు పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. గత నెల నుంచీ వర్షాలు లేవు. వేసిన పంటలు కూడా ఎండుతున్నాయి. కొత్త పంటలు వేసే పరిస్థితి లేదు. ఒక వైపు సాగర్ కాలువలకు నీళ్లు లేక ఆయకట్టులో 4.50 లక్షల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకంగా మారింది. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు కరువును గుర్తించే విషయంలోనూ పారదర్శకత లేదు. ఒకసారి మండలాలను కరువు కింద గుర్తించే రైతులకు అన్ని రకాలుగా ఇన్‌పుట్ సబ్సిడీలు ఇవ్వాల్సి

▶ 2లో

కరువు గుర్తింపులో జిల్లాకు అన్యాయం: సిపిఎం

కరువు మండలాల గుర్తింపులో జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు పంపిన కరువు నివేదికలను పరిశీలించకుండా కంటితుడుపుగా కరువు మండలాలు ప్రకటించారన్నారు. జిల్లాలో తీవ్ర కరువు పరిస్థితులు ఉంటే ఒక్క మండలం కూడా కరువు కిందకు రాకపోవడం వాస్తవాలకు విరుద్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లాలో కరువు పరిస్థితులు కనిపించలేదా? అని ప్రశ్నించారు. జిల్లాలో 32 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైతే కరువు కిందకు రాకపోవడం ఏమిటన్నారు. వేసిన పంటలు కూడా వర్షాల్లేక ఎండుతున్నాయన్నారు. తాగునీటికి జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పశువులకు కూడా ఎక్కడా నీరు అందుబాటులో లేదన్నారు. ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలన్నీ ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. రబీకి కరువు పరిస్థితులు కొనసాగుతున్నాయన్నారు. రబీ సాగు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునారాలోచించి జిల్లాలో లోటు వర్షపాతం ఉన్న మండలాలను కరువు కింద ప్రకటించాలన్నారు. కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.



ఒంగోలులో పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పొట్టిశ్రీరాములు త్యాగం స్ఫూర్తిదాయకం

8లో ▶

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డిఇఒ సుబ్బారావు

10న ఒంగోలులో చిత్రలేఖన పోటీలు

5లో ▶

అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-కొత్తపట్నం

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ సుజాత మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. తప్పని సరిగి యూనిఫాం ధరించాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సమస్యలపై ప్రజలు అందజేసే అర్జీలకు వెంటనే పరిష్కారం చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్, ఆదిత్య, పవన్, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'విజయశ్రీ'లో రాయితీపై వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు

దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ విజయశ్రీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులోని విజయశ్రీ హాస్పిటల్‌లో తెల్లరేషన్ కార్డు దారులకు 50 శాతం రాయితీపై బుధవారం వైద్యపరీక్షలు నిర్వహించారు. 33 మంది ఓపి విభాగంలో రాయితీ పొందారు. 27 మంది రాయితీపై దీర్ఘకాలిక అన్నవాహిక, జీర్ణాశయం, అల్సర్, కేన్సర్ నిర్ధారణ పరీక్షలు పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ వైద్యశాలలో ప్రతి నెలా 1వ తేదీన తెల్లరేషన్ కార్డు దారులకు 50 శాతం రాయితీపై వైద్యపరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ఓపి విభాగం రూ.4,950, గ్యాస్ట్రోస్కోపి విభాగంలో రూ. 32,400, రక్త పరీక్షల్లో రూ.23,200 కలిపి మొత్తం రూ.60,500 రాయితీపై వైద్య పరీక్షలు అందించినట్లు తెలిపారు.

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

జనరల్ నోటీస్

మహారాజశ్రీ రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P. No. 5/2023

బిట్వీన్

పాలకుర్తి దుర్గా భవాని, భర్త: లేటు సత్యనారాయణ మూర్తి, వయస్సు: 40 సం।లు, రాజుపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా ...పిటిషనరు

మరియు

1) ఆంధ్రా బ్యాంకు ప్రస్తుతం యూనియన్ బ్యాంకు రేపల్లె బ్రాంచి
2) స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రేపల్లె బ్రాంచి ...రెస్పాండెంట్స్

పై నెంబరున పిటిషనరు లేటు బొలిశెట్టి రామమోహనరావు తండ్రి: పున్నయ్య, రేపల్లె తాలూకు రెస్పాండెంట్లు బ్యాంకులలో అనగా 1వ రెస్పాండెంటు బ్యాంకు SB A/c No. 19564 మరియు 2వ రెస్పాండెంటు బ్యాంకు SB A/c No. 11090642496 లలో గల మొత్తములు పొందుటకు గాను సక్సెషన్ సర్టిఫికెట్ యిప్పించమని కోరుచూ పై నెంబరున పిటిషన్ దాఖలు చేసినందున అందు గురించి ఎవరికైనా ఎట్టి ఆక్షేపణలు యున్నచో పై కోర్టులో ది. 20.11.2023 న ఉదయం గం।। 10.30 ని।।లకు హాజరయి తెలుపుకోనినచో పరోక్షమందు విచారించి తీర్మానించబడును

(కోర్టువారి అనుమతిన)

వాయిదా తేది: 20.11.2023

వి. ఉదయ ప్రసాద్,
పిటిషనరు తరపు అడ్వకేటు, రేపల్లె.

మహారాజ శ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. 975/2022
ఇన్
ఓ.ఎస్. 486/2017

పఠాన్ పెద్ద సయ్యద్ మియా చనిపోయారు అతని వారసులు పఠాన్ సయ్యద్ పీరా ఖాన్ ..పిటిషనరు

వర్సెస్

షేక్ తొట్టి మాబు చనిపోయారు అతని వారసులు షేక్ తొట్టి ఫాతిమామరియు ఇద్దరు ...రెస్పాండెంట్లు

రెస్పాండెంట్ల చిరునామాలు :

3వ రెస్పాండెంట్) షేక్ తొట్టి రసూల్ తండ్రి షేక్ తొట్టి మాబు, వయసు సుమారు 49 సంవత్సరాలు, ముస్లిం, ఎక్స్ ఆర్మీ నివాసం ముండ్లపాడు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా,

4వ రెస్పాండెంట్) షేక్ తొట్టి బాషా తండ్రి షేక్ తొట్టి మాబు, వయసు సుమారు 47 సంవత్సరాలు, ముస్లిం, ఎక్స్ ఆర్మీ నివాసం ముండ్లపాడు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా,

పై నెంబరు పిటిషన్‌లో వాది పిటిషన్ పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 2వ తేదీ నవంబర్ నెల 2023 సంవత్సరంలో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్ట్ హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమునందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.

// కోర్ట్ వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేది : 01-11-2023

ఇట్లు,
శ్రీ షేక్ యాసిన్ బాషా
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా
సెల్ : 9346513649

కరువు కనిపించలేదట.!

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. పరిహారాలు వగైరా ఉంటాయి. వీటిని నిధులు కావాలి. ఇవన్నీ ఇప్పుడు ఎందుకనే భావనతో రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలను కుదించివుంచకుండ ఉన్నట్టుగానే ఖరారు చేసింది. జిల్లాలో 28 మండలాల్లో కరువు ఉన్నట్లు నివేదించారు. వ్యవసాయశాఖ రూపొందించిన అంచనాలను కలెక్టర్ దినేష్‌కుమార్ ప్రభుత్వానికి పంపారు. నిబంధనల పేరుతో వాటిని పక్కనబెట్టారు. దీంతో రైతులకు అన్యాయం జరిగింది. ఖరీఫ్‌లోనే కాకుండా రబీలోనూ ఇప్పుడు వర్షాభావం కొనసాగుతోంది. ప్రస్తుతం రెండు సీజన్లలో సాగులో ఉన్న సుమారు 49 వేల హెక్టార్లలో వివిధ పంటలు దెబ్బతినే పరిస్థితి ఎదురుకానుందని జేడీఏ ఎస్. శ్రీనివాసరావు ప్రభుత్వానికి తాజాగా నివేదిక పంపారు. పైగా సాగర్ ఆయకట్టులోనూ పంటల సాగు సందిగ్ధం నెలకొంది. ఆరు తడి పంటలకూ నీళ్ల లేని పరిస్థితి వచ్చింది. జిల్లాలో కరువు మండలాలపై పాలకపక్ష ప్రజాప్రతినిధులు స్పందించాల్సి ఉంది. ఖరీఫ్ లో చూస్తే ఒక సెప్టెంబరు నెలలో తప్ప అన్ని నెలల్లోనూ లోటు వర్షపాతమే నమోదైంది. కేవలం ఆరు మండలాల్లోనే సాధారణ వర్ష పాతం కురిసింది. 20 నుంచి 59 శాతం లోటు వర్షపాతం 25 మండలాల్లో ఉంది. బాగా లోటు ఉన్న మండలాలు 7 వరకూ ఉన్నాయి. ఖరీఫ్‌లో సాధారణ విస్తీర్ణం 1,95,165 హెక్టార్లలో ఉండగా.. 1,46,408 హెక్టార్లలో వివిధ పంటలు సాగయ్యాయి. 75 శాతం సాగు జరిగినట్లు గణాంకాలున్నాయి. ఈ పంటలు ఏవీ సజావుగా లేవు. దిగుబడులపై ఆశల్లేవు. రబీలోనూ ఇదే పరిస్థితి. పొగాకు నాట్లకు నీళ్లు లేవు. చాలా చోట్ల ఆలస్యం కాగా.. కొన్ని చోట్ల వదిలేశారు. కొలు రైతుల పరిస్థితి ఆందోళనగా మారింది. నీళ్ల లేక నాట్లు వేయలేదు. దీంతో కౌలు కూడా వృథాగా పోయింది. జిల్లాలో కరువు తీవ్రంగా ఉందని జడ్పీలోనూ చర్చ సాగింది. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కూడా కోరారు. తాగునీరు, సాగునీరు, కరువు సమస్యలపై చర్చ నడిచింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కరువు కింద గుర్తించి పంపిన మండలాలను కూడా పక్కన పెట్టేసింది. దీంతో జిల్లాలో ఒక్క మండలం కూడా కరువు కింద గుర్తించబడలేదు.

పత్రిక ప్రకటన
డాక్యుమెంట్స్ పోయినవి.

ప్రకాశం జిల్లా పొదిలి మండలం పొదిలి గ్రామ కాపురస్తుడు షేక్ మహమ్మద్ షఫీ తండ్రి నాగూర్ షరీఫ్ కు చెందిన ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. షేక్ మహమ్మద్ షఫీ గారు పొదిలి నుండి ఒంగోలు వెళ్లు నప్పుడు ఈ ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి. సదరు షేక్ మొహమ్మద్ షఫీ గారికి చెందిన పొదిలి సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీస్ నందు దస్తావేజు నెంబర్: 6612/2022 రుగా రిజిస్టర్ జరిగిన ఒరిజినల్ దస్తావేజులు పొదిలి బస్టాండ్ నందు పోయినవి. సదరు దస్తావేజులు దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

చిరునామా
షేక్ మహమ్మద్ షఫీ
తండ్రి నాగూర్ షరీఫ్,
ఎన్.జి.ఓ.కాలనీ,
పొదిలి గ్రామం, మండలం,
ప్రకాశం జిల్లా.
ఫోన్ నెం :9014323846

సర్టిఫికెట్లు పోయినవి

పంగులూరు మండలం, చందలూరు గ్రామానికి చెందిన నూతలపాటి నాగ చెంచలక్ష్మి తండ్రి చెంచు రామారావు అను నాకు సంబంధించిన పదవతరగతి, ఇంటర్, మరియు డిగ్రీ చదువులకు సంబంధించిన సర్టిఫికెట్లు పోయినవి. సోమవారం 30/10/2023న చందలూరు నుండి అద్దంకికి బస్సులో వెళ్తుండగా సదరు సర్టిఫికెట్లకు సంబంధించిన ఫైలు పోయినది. దొరికిన వారు 9603771551 కు తెలియజేయగలరని కోరు తున్నాను.

వివరములకు
నూతలపాటి నాగ చెంచులక్ష్మి
తండ్రి చెంచురామారావు
చందలూరు గ్రామము,
జె పంగులూరు మండలము, బాపట్ల జిల్లా.
సెల్: 9603771551

మహారాజ శ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.354/2021

అరిగేల సరస్వతి ...వాది

వర్సెస్

పలబత్తుని ఉమా మరియు నలుగురు ..ప్రతివాదులు

ప్రతివాది చిరునామా :

1వ ప్రతివాది) పలబత్తుని ఉమా భర్త లేట్ పలబత్తుని మల్లికార్జునా, వయసు సుమారు 35 సంవత్సరాలు, హిందూ, గృహిణి, ఇంటి నెంబర్ 6-87, పెద్ద మసీదు దగ్గర, బెస్తవారిపేట పోస్టు, మండలం, ప్రకాశం జిల్లా,

2వ ప్రతివాది) పలబత్తుని మనిష్ తండ్రి లేట్ పలబత్తుని మల్లికార్జునా, వయసు సుమారు 12 సంవత్సరాలు, విద్యార్థి, ఇంటి నెంబర్ 6-87, పెద్ద మసీదు దగ్గర, బెస్తవారిపేట పోస్టు, మండలం, ప్రకాశం జిల్లా,

3వ ప్రతివాది) పలబత్తుని ధనుష్ తండ్రి లేట్ పలబత్తుని మల్లికార్జునా, వయసు సుమారు 10 సంవత్సరాలు, విద్యార్థి, ఇంటి నెంబర్ 6-87, పెద్ద మసీదు దగ్గర, బెస్తవారిపేట పోస్టు, మండలం, ప్రకాశం జిల్లా,

5వ ప్రతివాది) పగడాల పార్వతి భర్త పి జయ రామ్, వయసు సుమారు 41 సంవత్సరాలు, హిందూ, గృహిణి, ఇంటి నెంబర్ 6-87, పెద్ద మసీదు దగ్గర, బెస్తవారిపేట పోస్టు, మండలం, ప్రకాశం జిల్లా,

పై నెంబరు దావాలో వాది దావా ప్లెయింటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 2వ తేదీ నవంబర్ నెల 2023 సంవత్సరంలో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// కోర్ట్ వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేది : 01-11-2023

ఇట్లు,
శ్రీ షేక్ యాసిన్ బాషా
వాది తరపు అడ్వకేటు
గిద్దలూరు, ప్రకాశం జిల్లా
సెల్ : 9346513649

పొలాలకు వెంటనే నీళ్లివ్వండి..

(మొదటిపేజీ తరువాయి)

పెత్తందారుల దాడిలో గాయపడిన మాదిగలకు పునరావాసం కింద చీరాల మండలంలో 436 మందికి ఇల్లు కట్టించారు.కొంతమందికి వివిధ శాఖలలో ఉద్యోగాలు, కొంతమందికి అర ఎకరం భూమి, కొంతమందికి చేపల చెరువులు కేటాయించింది. మిగిలిన వారికి స్వయంకృషి ప్రాజెక్టు కింద 62.06 ఎకరాల భూమిని వేటపాలెం మండలం కొత్తపేట, పుల్లరిపాలెం పంచాయతీల్లో కేటాయించారు. ఆ భూమిని లబ్ధి దారులకు ప్రభుత్వ అధికారులు పంచి ఇవ్వక పోవడంతో అది ఆక్రమణదారుల చేతుల్లోకి వెళ్లింది' అని తేళ్ల దేవదానం కలెక్టర్‌కు తెలిపారు.

- వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ సిలోన్ కాలనీ హద్దులు నిర్ణయించి, కాలనీలో ఇతరులు లేకుండా చూడాలని సిఐటియు నాయకులు పి.కొండయ్య, శివనాడియన్ సత్యవేలు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, జాయింట్ కలెక్టర్ సి. హెచ్.శ్రీధర్, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్ పాల్గొన్నారు.

మహారాజ శ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.577/2021
ఇన్
ఓ.ఎస్.354/2021

అరిగేల సరస్వతి ... పిటిషనరు

వర్సెస్

పలబత్తుని ఉమా మరియు నలుగురు...రెస్పాండెంట్లు

రెస్పాండెంట్ చిరునామా :

1వ రెస్పాండెంట్) పలబత్తుని ఉమా భర్త లేట్ పలబత్తుని మల్లికార్జునా, వయసు సుమారు 35 సంవత్సరాలు, హిందూ, గృహిణి, ఇంటి నెంబర్ 6-87, పెద్ద మసీదు దగ్గర, బెస్తవారిపేట పోస్టు, మండలం, ప్రకాశం జిల్లా,

పై నెంబరు పిటిషన్‌లో వాది పిటిషన్ పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 2వ తేదీ నవంబర్ నెల 2023 సంవత్సరంలో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్ట్ హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమునందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.

// కోర్ట్ వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేది : 01-11-2023

ఇట్లు,
శ్రీ షేక్ యాసిన్ బాషా
పిటిషనర్లు తరపు అడ్వకేటు
గిద్దలూరు, ప్రకాశం జిల్లా
సెల్ :9346513649

మహారాజ శ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. 973/2022
ఇన్
ఓ.ఎస్.486/2017

పఠాన్ పెద్ద సయ్యద్ మియా చనిపోయారు అతని వారసులు పఠాన్ సయ్యద్ పీరాఖాన్ ...పిటిషనరు

వర్సెస్

షేక్ తొట్టి మాబు చనిపోయారు అతని వారసులు షేక్ తొట్టిఫాతిమా మరియుఇద్దరు ....రెస్పాండెంట్లు

రెస్పాండెంట్ల చిరునామాలు :

3వ రెస్పాండెంట్) షేక్ తొట్టి రసూల్ తండ్రి షేక్ తొట్టి మాబు, వయసు సుమారు 49 సంవత్సరాలు, ముస్లిం, ఎక్స్ ఆర్మీ నివాసం ముండ్లపాడు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా,

4వ రెస్పాండెంట్) షేక్ తొట్టి బాషా తండ్రి షేక్ తొట్టి మాబు, వయసు సుమారు 47 సంవత్సరాలు, ముస్లిం, ఎక్స్ ఆర్మీ నివాసం ముండ్లపాడు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా,

పై నెంబరు పిటిషన్ లో వాది పిటిషన్ పరిహారం రాగోరి మీ పై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 2వ తేదీ నవంబర్ నెల 2023 సంవత్సరంలో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్ట్ హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమునందు పిటిషను విమర్శించి తీర్మానించబడును.

// కోర్ట్ వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేది : 01-11-2023

ఇట్లు,
శ్రీ షేక్ యాసిన్ బాషా
పిటిషనర్లు తరపు అడ్వకేట్స్
గిద్దలూరు, ప్రకాశం జిల్లా
సెల్ : 9346513649

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 993/2023
ఇన్
ఓ.యస్.నెం.129/2019

బత్తిని రమాదేవి .....పిటిషనరు/వాది

వర్సెస్

1.రేగలగడ్డ ఆవులయ్య చనిపోతే ఆయన వారసులు ....1వ ప్రతివాది
2.రేగలగడ్డ వెంకటేశ్వర్లు
2 టు 4 రెస్పాండెంట్లు యల్.ఆర్స్.ఆఫ్ 1వ
3. రేగలగడ్డ తిరుపతి
ప్రతివాది ప్రపోజుడ్ 2వ ప్రతివాది నుండి
4. కటారు రవణమ్మ
4వ ప్రతిపాది వరకు

టు

2 రెస్పాండెంట్ /2వ ప్రతివాది చిరునామా :

రేగలగడ్డ వెంకటేశ్వర్లు, తండ్రి రేగలగడ్డ ఆవులయ్య (లేట్) హిందూ, వయస్సు 46 సంవత్సరములు, సోమిదేవిపల్లి గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లోని రెస్పాండెంట్లు/ప్రతివాదులు, దావా పరిహారం రాగోరి మీపై పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్లో మీరు పైకోర్టులో హాజరై మీ ఆక్షేపనలు తెలుపుటకు వాయిదా 02-11-2023వ తేదినయున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారాగాని మీరు పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపు కనేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేది : 01-11-2023

ఇట్లు
శ్రీ డి.సిద్దయ్య
పిటిషనరు/వాది తరపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
సెల్ : 8897214930

వరి పంటకు అగ్గి తెగులు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

వరిపంటలో అక్కడక్కడ అగ్గి తెగులు సోకుతున్నదని, నివారణకు ఎకరాకు 400 మి.లీ ఐసోప్రోథయోలిన్ 40% (ఫ్యుజివన్) పిచికారి చేస్తే తెగులు అరికట్టవచ్చని రైతులకు తెలియజేశారు. ఎడిఎ డి.బాలాజీ నాయక్ రైతులకు సూచించారు. మండలంలోని గడికోట రైతు భరోసా కేంద్రం పరిధిలో పొలంబడి శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వరి పంట పొలాలు పరిశీలన చేశారు. ఆయన మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ నికర ఆదాయం, నాణ్యమైన దిగుబడి పొందుట, యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. మండల వ్యవసాయాధికారి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సమగ్ర యాజమాన్య పద్ధతులు, మిత్ర పురుగుల సంరక్షణ, సస్య రక్షణ పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జిపిఎస్ అమలు దుర్మార్గం

ప్రజాశక్తి-పీసీపల్లి

సీపీఎస్‌ను వారం రోజుల్లో రద్దు చేస్తామన్న చెప్పిన ప్రభుత్వం అంతకంటే దుర్మార్గమైన జీపీఎస్‌ను అమలు చేస్తుందని, ఉద్యోగులపై ప్రభుత్వం నిరంకుశంగా వ్యవరిస్తుందని బీటిఏ జిల్లా అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు అన్నారు. ఫ్రెండ్లీ ప్రభుత్వం అంటూనే ఉద్యోగులకు వ్యతిరేకమైన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. ఓపిఎస్ అమలు చేయకపోతే ప్రభుత్వం ఉద్యోగుల వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదన్నారు. 2019 నుంచి రావాల్సిన డిఏ అరియర్స్, సరెండర్ లివ్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం పీసీపల్లి మండలంలో సభ్యత్వం కోసం మండలంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సువర్ణబాబు, ఆంతోని, చిన్న వెంగయ్య, ప్రతాప్, శ్రీను, తదితరులు ఉన్నారు.

చెట్లను నరికేస్తున్న దృశ్యం

చెట్లు నరికివేత

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

మండల పరిధిలోని చదలవాడ నుంచి చీర్వానుప్పలపాడు వెళ్లే రహదారికి ఇరువైపుల తొమ్మిదేళ్ల క్రితం మొక్కలు నాటారు. అవి పెద్దవై పచ్చదనాన్ని అందిస్తున్నాయి. రాకపోకలు సాగించే బాటసారులకు నీడను అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మద్దిరాలపాడుకు చెందిన ఓరైతు తనపొలంలోకి నీడపడుతుందనే సాకుతో జెసిబితో పచ్చని చెట్లను తొలగించాడు. ఈ విషయాన్ని గమనించిన చీర్వానుప్పలపాడు సర్పంచి కుమారుడు మేడికొండ మురళీ చెట్లను తొలగింపును అడ్డుకున్నాడు. రహదారి వెంబడి చెట్లను నరికించి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

కొండపి: కొండపి మండలం వెన్నూరు గ్రామానికి చెందిన పోలినేని లక్ష్మయ్య, లక్ష్మి దంపతుల కుమారుడు లోకేష్ వివాహ వేడుకలు బుధవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, దామచర్ల పూర్ణచంద్రరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్యచౌదరి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంస్కృతిక ప్రదర్శనలో వల్లూరు విద్యార్థుల ప్రతిభ

కలెక్టర్ దినేష్ కుమార్ అభినందన

ప్రజాశక్తి-టంగుటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రమణయ్య పేర్కొన్నారు. 68వ రాష్ట్ర అవతరణ సందర్భంగా బుధవారం వల్లూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు వివిధ రకాల ఆట, పాటలతో అలరించారు. వల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు 3 బ్యాచ్‌లుగా 16 మంది విద్యార్థులు ఈ సాంస్కృతిక ప్రదర్శనకు హాజరయ్యారు. విద్యార్థులు కనబరిచిన ప్రతిభ కు కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థినులు కె సంధ్య, హర్షిణి, లిఖిత, రక్షిత, టి వసంత, కె మణిదీపిక తదితరులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్ జయలక్ష్మి, ఉపాధ్యాయులు మట్టికుంట మహేశ్వరరావు, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రం అందజేస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

బట్టీ విధానానికి స్వస్తి పలకాలి

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూన్న డాక్టర్ బి.శరత్

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

సైన్స్ పట్ల ఆసక్తి ప్రదర్శిస్తూ, సైన్స్ చెప్పే సత్యాలను మాత్రమే విద్యార్థులు పాటించాలని జన విజ్ఞాన వేదిక డాక్టర్ బి.శరత్ అన్నారు. బుధవారం స్థానిక వాగ్దేవి జూనియర్ కళాశాలలో జెవివి ఆధ్వర్యంలో శాస్త్రీయ విజ్ఞానం అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన డాక్టర్ బి. శరత్ మాట్లాడుతూ విద్యార్థులు బట్టి విధానానికి స్వస్తి పలికి, అవగాహనతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా రాణించాలన్నారు. అంతరిక్షంలోకి రాకెట్లను పంపే సాంకేతికత పెరిగినా నేటికీ ప్రజల్లో మూఢనమ్మకాలు ఉన్నాయన్నారు. ఆర్థికంగా నష్టం చేకూర్చే అలాంటి మూఢనమ్మకాలను విడిచిపెట్టాలన్నారు. విద్యార్థులు తమ సబ్జెక్టులోని సందేహాలను నివత్తి చేసుకుంటూ చదివి ముందంజలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కైపు సుబ్బారెడ్డి, డైరెక్టర్లు గొలమారి శివారెడ్డి, అడుగుల మోహన్, కొత్త శ్రీనివాసులు, పోతిరెడ్డి రవికుమార్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామచంద్రకోటలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ '

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని రామచంద్రకోట గ్రామంలో బుధవారం టిడిపి ఆధ్వర్యంలో భవిష్యతు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి గ్యారెంట్లు బాండ్లు పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక వారికి వర్తించే పథాకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఏరువ మల్లికార్జునరెడ్డి, యూనిట్ ఇన్‌ఛార్జీలు ఈదర మల్లయ్య, దొడ్డ శేషాద్రి, బూతు కన్వీనర్లు దేసు నాగేంద్రబాబు, చల్లా వెంకటేశ్వర్లు, మాలపాటి సుబ్బయ్య, ఊసిపెట్ల వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు కర్ర తిరుపాలురెడ్డి, మునగంటి సుబ్బారాయుడు, ఆచారి, కర్ర వెంకటేశ్వరరెడ్డి, వెంకయ్య, దర్సనం దేవయ్య, డి లాబాన్, యస్ చిన్నబాబు, డి చిన్న పోలయ్య, డి దానియేలు తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీ బాండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నాణ్యమైన పొగనారును వినియోగించాలి

పొగాకు బోర్డు మేనేజర్ కృష్ణశ్రీ

ప్రజాశక్తి -మద్దిపాడు

ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ట్రేల్లో పెంచే పొగనారును వినియోగించాలని పొగాకు బోర్డు మేనేజర్ కష్ణ శ్రీ తెలిపారు. మండల పరిధిలోని వెల్లంపల్లిలో నారుమడి పెంపకం, మెలకువలు బెట్ట పరిస్థితులలో పొగాకు పండించడం ఎలా అనే అంశంపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కష్ణ శ్రీ మాట్లాడుతూ ట్రైన్ ఆర్ల పెంచే మొక్క బెట్ట పరిస్థితులలో బాగా తట్టుకుంటుందన్నారు. పొగాకు బోర్డు ఎక్స్టెన్షన్ మేనేజర్ జి.దామోదర్ రావు మాట్లాడుతూ ఒకసారి వినియోగించి పడేసే ప్లాస్టిక్ వల్ల కలిగే పర్యావసనాలు, పర్యావరణ కాలుష్యం గూర్చి వివరించారు. జనపనార సంచులను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. సిటిఆర్ఐ హెడ్ డాక్టర్ ఎం. అనురాధ, ఐటిసి శాస్త్రవేత్త డాక్టర్ బిఎస్. రెడ్డి మాట్లాడుతూ పొగాకు పంటలో అనుసరించాల్సిన పద్ధతులు, మెలకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి పొగాకు బోర్డు సూపరింటెండెంట్ సత్య శ్రీనివాస్, ఐటిసి జనరల్ మేనేజర్ శివకుమార్, పొగాకు బోర్డు ఆర్ఎం లక్ష్మణ్ రావు, పొగాకు బోర్డు సభ్యులు మారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, పద వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పొగాకు బోర్డు మేనేజర్ కష్ణ శ్రీ

పూరి గుడిసె దగ్ధం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మండల పరిధిలోని పెద్దనాగులవరం గ్రామంలో చెంచు కాలనీకి చెందిన దాసరి నాగమ్మ పూరి గుడిసె బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైంది. దీంతో రూ.లక్ష ఆస్తినష్టం జరిగినట్లు కాలనీ వాసులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచి వీరబాబు రమణయ్య వెంటనే మార్కాపురం అగ్నిమాపక కేంద్రంకు సమాచారం ఇవ్వడంతో హుటహుటీన అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆదుపు చేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న సామాగ్రి కాలిపోతుందని దాసరి నాగమ్మ వాటిని బయటికి తీసుకొని వస్తున్న క్రమంలో ఆమెకు త్రీవ గాయాలు అయ్యాయి. దీంతో స్థానికులు ఆటోలో దాసరి నాగమ్మను మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పడి యువకుడు మృతి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మండలంలోని సంజీవరావుపేట గ్రామంలో విద్యుత్ ట్రాన్స్‌ఫారంపై పడి యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని బురుజు పల్లి గ్రామానికి చెందిన అగ్నిగుండాల చిన్న ఈశ్వరయ్య కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. కూలిపని నిమిత్తం సంజీవరావుపేట గ్రామంలో డిష్ కేబులు వైర్లు లాగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి విద్యుత్ ట్రాన్సారంపై పడి విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. మతుడు చిన్న ఈశ్వరయ్య(32)కు భార్య, నలుగురు సంతానం, పక్షవాతంతో మంచంలో బాధపడుతున్న తండ్రి ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆస్పత్రికి తరలించారు.

స్తంభాల వైరు చోరీ

ప్రజాశక్తి-కొమరోలు

మండలంలోని రాజుపాలెం గ్రామ రెవెన్యూ విలాకాలోని వైజా కష్ణారెడ్డి, మున్నా పొలంలో బోరు స్టాటర్, ఆరు స్తంభాల వైరును గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారని రైతులు తెలిపారు. పొలంలో బోరు కోసం స్తంభాలపై ఏర్పాటు చేసిన విద్యుత్ తీగను అపహరించారు. ఇటీవలే నీటి బోరు కోసం విద్యుత్ తీగలు ఏర్పాటు చేశామని రైతులు తెలిపాడు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్ తీగలు చోరీ చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలు చోరీకి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత రైతులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యుత్ తీగల చోరీ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

మండలంలోని తంబళ్లపల్లి గ్రామంలోని ఓ పొలంలో గుర్తు తెలియని వ్యక్తులు పొలంలో బోరు కోసం స్తంభాలపై ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను దొంగతనానికి పాల్పడ్డారు. ఇటీవలనే నీటిబోరు కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగెలను దోచుకెళ్లారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఓవైపు అనావష్టితో తీవ్ర నష్టాల్లో ఉండగా మరోవైపు విద్యుత్తు ట్రాన్స్‌ఫారాలు, తీగలు, మోటార్లు, విద్యుత్ తీగలు దొంగతనాలకు గురికావడంతో రైతులు మరింత కష్టాల్లోకి కూరుకుపోతున్నారని వాపోయారు. రైతు కష్టాన్ని పట్టించుకునేవారెవరు అంటూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కనీసం విద్యుత్ దొంగతనాలు జరగకుండా అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

'గడప గడపకూ'లో మాగుంట

ప్రజాశక్తి-కొనకనమిట్ల

నవరత్నాలు పథకంతో పేదల జీవితాల్లో వెలుగులు నిండినట్లు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని చిన్నారికట్ల లో గడపగడపకూ మన ప్రభుత్వం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. సచివాల వ్యవస్థతో ప్రజలు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. తొలుత గ్రామ సచివాలయ భవనాన్ని ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కెపి.నాగార్జున రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి, ఎంపిపి మురళి కష్ణ, జడ్‌పిటిసి అక్కి దాసరి ఏడుకొండలు, సర్పంచి గోసుల అనురాధ. వైసిపి మండల కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి ,సచివాలయ కన్వీనర్ పెద్ద వెంకటరెడ్డి,ఎంపిటిసి ధనలక్ష్మి, మాజీ ఎంపిపి ఉడుముల రామానాయుడు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాతలకు సన్మానం

ప్రజాశక్తి-దర్శి

కల్యాణ మండప నిర్మాణానికి దాతలు సహకరించాలని శ్రీలక్ష్మీ పద్మావతి సమేతా శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం కమిటీ నిర్వాహకులు రెడ్డం వెంకటరెడ్డి, సందిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద నిర్మిస్తున్న కల్యాణ మండపం నిర్మాణానికి విశ్రాంత తహశీల్దారు రంగయ్య రూ.10,116, టి.రంగయ్య, శివరాజ్‌నగర్‌కు చెందిన బండారు పేరయ్య రూ.10,116 విరాళంగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను నిర్వాహకులు సన్మానించారు.

జీడిపప్పు దండతో బలరాంను సత్కరిస్తున్న దేవరాజు

జీడిపప్పు మాలతో సత్కారం

ప్రజాశక్తి - చీరాల

అన్ని రంగాలలో చీరాలను అభివృద్ధి పదంలో నడుపుతున్న శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి జన్మదినం సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు రామకృష్ణాపురంలోని ఎంఎల్ఎ క్యాంప్ కార్యాలయంలో జీడిపప్పు మాలతో ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డా నరేష్, మురళి, రాజశేఖర్‌రెడ్డి, బూదటి వెంకటేష్, బొబ్బ అంజిబాబు, నరేంద్ర, శ్రీకాంత్, ఎ నరేంద్ర, ఖాజా, సుమన్, అనిల్, బాబీ, శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

వాలంటీర్ నియామక పత్రం అందజేస్తున్న సర్పంచి

నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక సి18 క్లస్టర్‌కు ఎంపికైన వాలంటీర్ పి కుమారికి సర్పంచ్ ధారా రవికిరణ్మయి నియామక పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అదే విధంగా చూడాలని అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. క్రమశిక్షణతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి కోట శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు సలీం, నాయకులు చెన్నయ్య, అరుణశాస్త్రి పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌పై అవగాహన కలిస్తున్న శ్రీనివాసులురెడ్డి

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ప్రచారం కల్పించాలి

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ ఆఫర్ చేస్తున్న 10వ తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులను అర్హులైన వారందరికీ అందుబాటులో తెచ్చే విధంగా రూపొందించిన కార్యక్రమాలను విద్యార్థులకు తెలిసే విధంగా విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రకాశం, బాపట్ల జిల్లాల కోఆర్డినేటర్ బిజ్జం శ్రీనివాసులురెడ్డి కోరారు. పట్టణంలో సాల్వేషన్ ఆర్మీ విలియంబూత్ ఐటిఐ కళాశాలలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ కోర్సులపై బుధవారం అవగాహన కల్పించారు. వివిధ కారణాలతో చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ టెన్త్, ఇంటర్ కోర్సులు ఉపయోగపడతాయని అన్నారు. వివిధ విభాగాల్లో ఉద్యోగులు, గృహిణులకు అతి తక్కువ ఫీజులతో టెన్త్, ఇంటర్ చదువుకునే అవకాశం ఉందని అన్నారు. ఆయా కోర్సుల ప్రత్యేకతలను వివరించారు. కార్యక్రమంలో బాపట్ల ప్రాంతాల ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ల సమన్వయకర్తలు గొర్ల శ్రీనివాసరావు, అబ్దుల్ కరీం, నూర్ భాషా నాగూర్, షేక్ సుభాని, శీలం సాగర్, కళాశాల ప్రిన్సిపల్ మేడికొండ సునీల్, లలిత, శశి, ఓపెన్ స్కూల్ విభాగం ప్రతినిధి సైకం శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలి

ప్రజాశక్తి - రేపల్లె

విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై నవంబర్ 8న ఎస్ఎఫ్ఐ చేపట్టిన విద్యాసంస్థల రాష్ట్ర బంద్‌కు ఎల్‌కెజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ, ప్రవేటు విద్యాసంస్థలు సహకరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్ కుమార్ కోరారు. ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, ఇతర విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో కేజీ టు పీజీ విద్యాసంస్థల బందుకు పిలుపునిచ్చాయని అన్నారు. ఈ బంద్‌ను రెపల్లె మండలంలో జయప్రదం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. బిజెపి కేంద్రంలో అధికారాన్ని చేపట్టిన దగ్గర నుండి ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు దోచిపెట్టడమే పనిగా చేస్తున్నారని ఆరోపించారు. పరిశ్రమలను స్థాపించి ఉద్యోగాలు ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను అమ్మడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. దీనికి నిరసనగా విశాఖ ఉక్కు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలు, ప్రజలు ఆందోళన చేస్తున్నారని అన్నారు. ఈ ఆందోళనలు నవంబర్ 8నాటికి వెయ్యి రోజులవుతుందని అన్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ విషయంలో తన వైఖరి మార్చుకోకపోగా ప్రైవేటీకరణ తమ విధానం అంటూ బిజెపి నేతలు ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు.విశాఖ ఉక్కు కోసం ఆనాడు ఎంతో మంది విద్యార్థులు తమ ప్రాణాలను త్యాగం చేసి స్టీల్ ప్లాంట్ స్థాపనకు కృషి చేశారని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కేంద్రానికి మెడలు వంచి పని చేస్తుందని ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కట్టుబడి ఉన్నామని చెబుతూ స్టీల్ ప్లాంట్ సాధనకై పోరాటాలు చేసే వారిపై నిర్బంధాలు విధించడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వతం ద్వంద వైఖరి తగదని అన్నారు. స్టీల్ ప్లాంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వమే ముందుకు వచ్చే పని చేయాలని కోరారు. విద్యాసంస్థల బందు, విశాఖ ఉక్కు పరిరక్షణ ఉధ్యమంలో ప్రజలు కలిసిరావాలని కోరారు.

విద్యార్థుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మనోజ్

ప్రజారక్షణభేరిని జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - అద్దంకి

జిల్లాలో ఈనెల 7, 8తేదీల్లో జరిగే ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కోరారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం ప్రజారక్షణబేరి ప్రచారం పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ ఈనెల 7న ప్రకాశం జిల్లా నుండి బాపట్ల జిల్లా మేదరమెట్లలోకి ప్రజారక్షణభేరి బస్సు యాత్ర బృందం వస్తుందని చెప్పారు. అనంతరం అద్దంకిలో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. అక్కడి నుండి పల్నాడు జిల్లాలోకి వెళుతుందని చెప్పారు. 8న ఉదయం 10 గంటలకు బాపట్ల జిల్లా పర్చూరులోకి మరల ప్రజారక్షణ బేరి బస్సు యాత్ర బృందం వస్తుందని తెలిపారు. పర్చూరులో బహిరంగ సభ అనంతరం చీరాల, బాపట్ల, బట్టిబ్రోలులో బహిరంగ సభలు జరుగుతాయని తెలిపారు. బస్సు యాత్రలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎంఎ గఫూర్, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ పుణ్యవతి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు డి రమాదేవి, సిపిఎం రాష్ట్ర నాయకులు కె ఉమామహేశ్వరరావు, కె ప్రభాకరరెడ్డి, వి కృష్ణయ్య, కె రమాదేవి పాల్గొంటారని తెలిపారు. ప్రజాసమస్యలపై యాత్ర బృందానికి వినతి పత్రాలు ఇవ్వాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

షాదీఖానా అభివృద్ధికి చేయూత

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

పట్టణంలోని మార్కెట్ వద్ద గల ముస్లిం సాది ఖానాలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్ఎ కోన రఘుపతి మాట్లాడారు. పట్టణంలోని ముస్లిం షాదీ ఖానా నిర్వహణ బాధ్యతలు అంజుమన్ -ఏ - ఇస్లామియాకు అప్పగించినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ముస్లిం షాధికానా కార్యనిర్వహణలో లేనందున దానిని ఆధునీకరణ చేయుటకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహకారం కల్పిస్తానని అన్నారు. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ద్వారా ప్రభుత్వం నుండి రూ.25లక్షలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని అన్నారు. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ ద్వారా మరో రూ.20లక్షల వచ్చే విధంగా చర్యలు చేపడతానని అన్నారు. షాధికాన ఆధుని కరణ నిమిత్తం తన వంతుగా రూ.5లక్షలు విరాళం ఇస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి నుండి ముస్లిం షాదిఖాన పూర్తి బాధ్యతలు అంజుమాన్ కమిటీ చూస్తుందని అన్నారు. ప్రభుత్వ, అంజుమన్ నిధులతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులు షాదీ ఖానా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. ప్రస్తుతానికి రెండు నెలలలోపు షాది ఖానాను ముస్లిం ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా అంజుమన్ కమిటీ చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్, వైసీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్, అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని, పెద్ద మసీదు ప్రెసిడెంట్ రహీమ్ జానీ, న్యాయవాది జమురుద్ భాష, సయ్యద్ పిర్ పాల్గొన్నారు.

ముస్లిలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోన రఘుపతి

చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి - బాపట్ల

మారుతున్న జీవన పరిస్థితులకు అనుగుణంగా ప్రజారోగ్య అవసరాల దృష్ట్యా చిరుధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాలు వినియోగించాలని ఆహార విజ్ఞాన కళాశాల విద్యార్థులు ప్రచారం ప్రారంభించారు. స్థానిక ఫుడ్ సైన్స్ కాలేజీలో 4వ సంవత్సరం విద్యార్థులు చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఆహార పదార్థాలైన రాగి పిండి, రాగి మాల్ట్, రాగి దోశ పిండి, మల్టీ మిల్లెట్ పిండి, రాగి మురుకులు, రాగి పిండితో తయారు చేసిన లడ్డు వంటి పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలపై పట్టణంలో విక్రయ ప్రచారం చేశారు. బీటెక్ విద్యా విభాగంలో చిరుధాన్యాల ఆహార పదార్థాల ప్రచారంలో విద్యార్థులు వెలుగుల సంపత్, శివప్రసాద్, గీతిక, హారిక, అరుంధతి పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై ప్రచారం చేస్తున్న విద్యార్థులు

ఉద్యోగుల బత్యం చెక్కు అందజేస్తున్న మంత్రి నాగార్జున

ఉద్యోగుల భత్యం విడుదల

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

జంపని సహకార చక్కెర కర్మాగారంలో పనిచేసిన ఉద్యోగులకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో బుధవారం స్థానిక శాసనసభ్యులు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జున చేతుల మీదుగా చెక్కులు అందజేశారు. ఎన్నో ఏళ్లుగా ఈ ఫ్యాక్టరీ మూత పడిపోవడంతో ఉద్యోగులకు వేతనాలు కూడా రాక వస్థలు పడుతున్నారు. ఇలాంటి తరుణంలో ఇటీవ చుండూరు మండలం యడ్లపల్లిలో జరిగిన కార్యక్రమానికి వచ్చిన సిఎం జగన్మోహన్ రెడ్డికి ఉద్యోగస్తులు తమ సమస్యను వివరించారు. మంత్రి నాగార్జున సహకారంతో రూ 3.68కోట్ల నిధులు మంజూరు కాగా వాటిని ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయబడ్డాయని తెలిపారు. ఉద్యోగులకు రూ.14.74కోట్లు రావాల్సి ఉండగా తొలి విడతగా ఈ నిధులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. మొత్తం 352మందికి ఈ సొమ్మును జమ చేసినట్లు తెలిపారు. వీరిలో 93మంది పర్మినెంట్ ఉద్యోగులు, 64మంది సీజనల్ పర్మినెంట్ ఉద్యోగులు కాగ 112మంది ఎన్ఎంఆర్ ఉద్యోగులు, 9మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. ఇదిలా ఉండగా జంపని సహకార చక్కెర సంఘం దాదాపు రూ.150కోట్ల నష్టాల్లో ఉన్నట్లు యాజమాన్యం తెలిపారు. మిగిలిన రూ.11.6కోట్లు రావాల్సి ఉంది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ మూతపడటంతో కార్మికులు 2014లోనే ఆనాటి ప్రతిపక్ష నేత జగన్మోహన్ రెడ్డినీ కలిసి విన్నవించారని అన్నారు. దీని దృష్ట్యా ఎడ్లపల్లి సభలో కార్మికులకు వేతనాలు అందిస్తానని జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ యెల్లమాటి మోహన్, సర్పంచ్ మార్తమ్మ, వైసీపీ మండల కన్వీనర్ బొల్లిముంత ఏడుకొండలు, పిఎసిఎస్ చైర్మన్ గాజుల భానుప్రకాష్, కోగంటి లవ కుమార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తా

ప్రజాశక్తి - పర్చూరు

ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చేస్తానని ఎస్సై వి రవిశంకరరెడ్డి అన్నారు. నూతన ఎస్సైగా నియమితులైన ఆయన బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడారు. బొమ్మల సెంటర్లో ప్రతిరోజు పోలీసులు విధుల్లో ఉంటారని తెలిపారు. పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడి పందాలు, గంజాయి విక్రయ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్య ఉన్నవాళ్లు నేరుగా తనను సంప్రదించాలని కోరారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్సి, ఎస్టీ సెల్ విభాగంలో పనిచేస్తూ బదిలీపై వచ్చినట్లు తెలిపారు.

ఎస్ఐ రవిశంకరరెడ్డి

ఈవిఎంల పరిశీలన పూర్తయ్యే వరకు

రాజకీయ పార్టీలు సహకరించాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఈవిఎం, వి.వి.ప్యాట్స్ యంత్రాల మొదటి దశ పరిశీలన నూరు శాతం ముగిసే వరకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా కోరారు. గుర్తింపు పొందిన రాజకీయపార్టీల నాయకులతో బుధవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్లో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ నేపథ్యంలో ఈ.వి.ఎమ్ యంత్రాలు అత్యంత పారదర్శకంగా పనిచేసేలా పరిశీలన జరుగుతుందన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురించినప్పటికీ నేటివరకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతుందన్నారు. డిసెంబర్ 9వ తేదీ వరకు నూతన ఓటర్లు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. పరిశీలన, విచారణ పూర్తి చేసిన తరువాత 2024 జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితా ముద్రిస్తామన్నారు. 17 సంవత్సరాలు నిండి 18 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న యువతకు ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత అధికారులతో పాటు రాజకీయ పార్టీల నాయకులపై ఉందన్నారు. సమావేశంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కష్టకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రవి, సి.పి.ఎమ్ నాయకులు కోటేశ్వరరావు, వై.సి.పి నాయకులు మాల్యాద్రి, టి.డి.పి నాయకులు రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

10న ఒంగోలులో చిత్రలేఖన పోటీలు

- సృజనాత్మకత వెలికి తీసేందుకు పోటీలు దోహదం

- వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన డిఇఒ సుబ్బారావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బాలల దినోత్సవం సందర్భంగా దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 10న ఒంగోలులో జరిగే చిత్రలేఖన పోటీలలో విద్యార్థులు పాల్గొని వారి సృజనాత్మకతను ప్రదర్శించాలని ఆర్‌జెడి, జిల్లా విద్యా శాఖాధికారి విఎస్ సుబ్బారావు కోరారు. స్థానిక సెయింట్ థెరిస్సా ఉన్నత పాఠశాలలో చిత్రలేఖన పోటీల వాల్‌పోస్టర్‌ను బుధవారం డిఇఒ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు చిత్రలేఖన పోటీలు దోహదపడతాయన్నారు. కమిటీ కన్వీనర్ కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈ పోటీలు 2 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొనవచ్చన్నారు. మూడు విభాగాలు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్ విభాగాలలో జరగనున్న పోటీలలో నచ్చిన అంశం, పల్లె జీవనం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై చిత్రలేఖన పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. కమిటీ కో-కన్వీనర్ డిఎల్ ప్రసాద్ మాట్లాడుతూ చిత్రలేఖన పోటీలు ఈనెల 10న ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయలో ఉదయం 10 నుంచి 12 గంటల వరకు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎపిఎంఇఒ ఎం.రమేష్, బి.వెంకట్రావు, తిరుపతయ్య, ప్రకాష్ పాల్గొన్నారు.

షిర్డీసాయి ఆలయానికి శిద్దా భారీ విరాళం

ప్రజాశక్తి-చీమకుర్తి

విరాళం అందజేస్తున్న శిద్దా కుటుంబం

మహారాష్ట్రలోని షిర్డీ సాయి సంస్థాన్ షిర్డీసాయి ఆలయానికి రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు, టిటిడి బోర్డు సభ్యులు శిద్దా సుధీర్‌కుమార్, శృతి దంపతులు రూ.5 లక్షల విరాళం అందజేశారు. బుధవారం వారు షిర్డీలోని షిర్డీసాయి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో శిద్దా దంపతులను స్వాగతం పలికారు. ఆలయ అధికారులు శిద్దా రాఘవరావు, శిద్దాసుధీర్‌కుమార్ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో శిద్దా ఆరాధ్య, శిద్దా వ్రిష్, మన్యం ఫణికుమార్, సునీత దంపతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు మండలంలోని బండ్లమూడి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మురారి హేమంత్ ఎంపికయ్యారు. బుధవారం మండలంలోని బూదవాడలో జరిగిన స్కూలు గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-14 విభాగంలో హేమంత్ సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 9 నుంచి 14 వరకు అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా బుధవారం బండ్లమూడి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టివిఎల్ కాంతారావు, పిడి శేషగిరిరావు విద్యార్థి హేమంత్‌ను అభినందించారు.

బాలల చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-సిఎస్‌పురం

బాలల చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సచివాలయ పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ అన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ జిల్లా ఎన్‌బిసిసి సెల్ మరియు కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, బాల్యవివాహాల నిరోధక కమిటీ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బాల్యవివాహాల నిషేధ నియమాలపై అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ దేవకపావరం, జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఖాదరున్నిసా బేగం పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

జూడో పోటీల్లో పాకల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ జూడో పోటీల్లో శింగరాయకొండ మండలం పాకల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు మూడు పతకాలను సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు డి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలు శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం చిగిచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరగగా పాకల విద్యార్థులు అద్భుత ప్రదర్శనతో మూడు బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి హజరత్తయ్య తెలిపారు. అండర్ 14, 36 కేజీల విభాగంలో వాయల యమున, 50 కేజీల విభాగంలో వాయల ప్రసన్నకుమార్, అండర్ -19.. 66 కేజీల విభాగంలో మామిళ్ల రాకేష్ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాల భర్తీలో తీవ్ర జాప్యం

ప్రజాశక్తి -శింగరాయకొండ

పోలీసు శాఖ లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాల భర్తీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, అలాగే బ్యాక్ లాగ్ ఉద్యోగాల పదోన్నతులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం లేదని, వాటి అమలుకొరకు విజయవాడలో ఎస్సీ కమిషన్ చైర్మన్ మరియు ఎస్టీ కమిషన్ సెక్రటరీని కలసి వివరించినట్లు జైభీమ్ పీపుల్స్ జేఏసీ జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు తెలియజేశారు. ప్రధానంగా పోలీసు శాఖలో ఎస్సై మరియు సీఐల ప్రమోషన్ ప్రక్రియ చేపట్టలేదని, ఎస్సీ ఎస్టీ నియామకాల అపాయింట్‌మెంట్ రిజిస్టర్ మెయింటైన్ చేయడం లేదని పేర్కొన్నారు. దీని వలన రాజ్యాంగం ప్రకారం పొందవలసిన అవకాశాలను ఆయా వర్గాల వారు కోల్పోతున్నారని తెలిపారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు బాధ్యతగా పనిచేయాలి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

అంగన్వాడీ కార్యకర్తలు తమ విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవ కపావరం తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తల సెక్టార్ సమావేశం బుధవారం సిఎస్‌పురంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలు విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. సమయపాలన కచ్చితంగా పాటించాలని తెలిపారు అంగన్వాడీ కేంద్రాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎవరైనా అలసత్వం వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలనే ధ్యేయం

ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఆర్‌బికెను ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట

జగనన్న ప్రభుత్వం రాష్ట్రంలో అవినీతి రహిత పాలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొనకనమిట్ల తువ్వపాడు గార్లదిన్నె గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలల కన్నా స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ సచివాలయం చేపట్టడం జరిగిందన్నారు. పేద ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో అధికారులనే ఇంటి వద్దకు పంపించి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలందరికీ చేరాలని సదుద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. గ్రామస్థాయి ఉద్యోగులు దుడసంకల్పంతో పనిచేయాలని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ జగనన్న పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నారని పాదయాత్రలో ఇచ్చిన హామీలను 90 శాతం పైగా నెరవేర్చారని భవిష్యత్తులో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. కొనకనమిట్లలో సచివాలయ భవనం, కొనకనమిట్ల నుండి నాగం పల్లెకు వెళ్లే తారు రోడ్డు, తువ్వపాడు, గార్లదిన్నెల్లో రైతు భరోసా కేంద్రాలను ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ,ఎమ్మెల్యే కుందురు నాగార్జున రోడ్లు ప్రారంభించారు . కొనకనమిట్ల తువ్వపాడు, గార్లదిన్నె గ్రామాలలో నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని, మేళ తాళాలతో, పూలమాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మూరబోయిన మురళీకృష్ణ జడ్పిటిసి ఏడుకొండలు, సర్పంచులు లక్ష్మీ తిరుపతమ్మ సిలువకుమారి ,పెద్ద కొండయ్య, ఎంపిటిసిలు కల్లం సుబ్బమ్మ ,గొంగటి జనిపా , చిన్నమ్మి, మండల వైకాపా కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి, డి ఈ శ్రీధర్రెడ్డి , ఎంపీడీవో అద్దంకి శ్రీనివాస్ మూర్తి, పశువైద్యాధికారి ఎం రాజ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి కె రాజకుమారి పాల్గొన్నారు.

'పేస్' అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

ప్రజాశక్తి - టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల గణిత విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆకురాతి నాగమల్లేశ్వరరావుకు గౌరవ డాక్టరేట్ లభించినట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ పి ఎల్ ఎన్ శర్మ పర్యవేక్షణలో 'ఇన్వెస్టిగేషన్స్ ఆఫ్ ఐడియల్స్ ఇన్ టెర్నరి గామా సెమీరింగ్స్' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఈ డాక్టరేట్ ను ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్‌తో పాటు ప్రిన్సిపాల్ జి వి కె మూర్తి, స్టూడెంట్స్ డీన్ ఆర్ వీరాంజనేయులు, ఏ ఓ ఎం రమణబాబు, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి ఎం రవీంద్ర, కళాశాల అధ్యాపక సిబ్బంది డాక్టరేట్ పొందిన నాగమల్లేశ్వరరావుకు అభినందన తెలియజేశారు.

ఎమ్మెల్యే స్వామి మళ్లీ గెలవాలని పాదయాత్ర

ప్రజాశక్తి -శింగరాయకొండ

కొండపి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మళ్లీ మూడోసారి శాసన సభ్యులుగా గెలుపొందాలని, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద పెట్టిన అక్రమ కేసులు తొలగిపోవాలని కోరుతూ బుధవారం టిడిపి యువకులు శింగరాయకొండ నుంచి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రను టిడిపి ఒంగోలు పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షులు సన్నిబోయిన శ్రీనివాసులు నాయుడు టిడిపి జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్రలో రావులపల్లి ప్రవీణ్ చౌదరి, పులి మురళి, కె.మనోహర్, ఏ సతీష్ ఉన్నారు.

మద్యం 'చిచ్చు'.!

ఒంగోలు, కర్నూల్‌రోడ్డులోని వాసవీకాలనీ వద్ద రోడ్డుపై బుధవారం ఉదయం కొన్ని గృహోపకరణాలన్నీ దగ్ధమై ఉన్నాయి. అటుగా వెళ్లే ప్రయాణికులంతా 'ఈ సమయంలో భోగి మంటలేవరు వేశారా?' అని చర్చించుకుంటున్నారు. అయితే అక్కడ నివాసముండే ఓ వ్యక్తి మంగళవారం రాత్రి పూటుగా మద్యం సేవించి వచ్చి.. ఇంట్లో గొడవపడి.. అనంతరం ఇంట్లో ఉన్న వస్తువులన్నీ బయటకు తెచ్చి.. నిప్పుపెట్టాడని స్థానికులు చెప్పారు. మద్యం కుటుంబాల్లో ఎలా 'చిచ్చు' పెడుతుందో తెలియజేయడానికి ఇదో ఉదాహరణ..

- ప్రజాశక్తి, ఒంగోలు

పంట కాల్వలు పరిశీలిస్తున్న ఎఒ టి బాలాజీ గంగాధర్

పంట కాలువల పరిశీలన

ప్రజాశక్తి - చెరుకుపల్లి

ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల నేపధ్యంలో రైతులు సాగునీటిని పొదుపుగా వాడాలని, ఇతరులకు కూడా అవకాశం కల్పించాలని ఎఒ టి బాలాజీ గంగాధర్ సూచించారు. మండలంలోని రాంబోట్లపాలెం, బలుసుల పాలెం, చెరుకుపల్లి గ్రామాలలోని పంట పొలాల కాలువలను ఇరిగేషన్ ఎఈతో కలిసి బుధవారం పరిశీలించారు. నీటి విడుదల జరిగినప్పటికీ వర్షాభావ పరిస్థితుల వలన దిగువ పొలాలకు నీరు అందరం లేదని తెలిపారు. రైతులు సాగునీటిని జాగ్రత్తగా వాడుతూ పక్క రైతులకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. పంటలు సాగు చేసిన రైతులు నీటి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఉన్న నీటిని వృధా కాకుండా సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. వీరి వెంట ఇరిగేషన్ ఎఈ రవీంద్ర పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తి సంఘాల ప్రతినిధులతో ఎంపిపి లలితకుమారి

ముగిసిన రైతు సంఘాల శిక్షణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల సమైక్య ఆధ్వర్యంలో చేపట్టిన రైతు ఉత్పత్తి సంఘాల లీడర్ల శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈసందర్భంగా ఎంపిపి లలిత కుమారి మాట్లాడుతూ శిక్షణ పొందిన లీడర్లు భరోసా కేంద్రాల్లోని శాస్త్రవేత్తల సమన్వయంతో అధిక ఉత్పత్తులు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి తయారు చేసుకునే కషాయాలతో రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏపిఎం జి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు ఉత్పత్తి సంఘాల సమన్వయంతో ప్రతి నెల పొదుపు చేసుకునే విధంగా చూడాలని అన్నారు. పుస్తక నిర్వహణ, నెలవారి సమావేశాలు చేపట్టాలని అన్నారు. రైతు ఉత్పత్తి సంఘాల సమస్త, ఆయా బ్యాంకులు అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలని అన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌పి ఝాన్సీ, సీసీలు రజనీ, హనోకు, సాంబయ్య పాల్గొన్నారు.

అండర్-19 క్రీడాజట్ల ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ -19 జిల్లా టీమ్ క్రీడా జట్ల ఎంపిక ఈ నెల 2నుండి నిర్వహించనున్నట్లు ఉమ్మడి గుంటూరు జిల్లా క్రీడా విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శి జి కోటేశ్వరి బుధవారం తెలిపారు. 2న టేబుల్ టెన్నిస్ గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగుతుందని అన్నారు. అథ్లెటిక్స్ పోటీలు డాక్టర్ డిఎస్ రాజు కళాశాల, ఖాజీపాలెం, పిట్లలవానిపాలెంలో నిర్వహిస్తారని తెలిపారు. 6న రగ్బీ క్రీడలు గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరుగుతాయని తెలిపారు. 7న వ్రెస్టిలింగ్ ఆటల పోటీలు అచ్చంపేట ఏపీఆర్‌జెసి జూనియర్ కళాశాలలో జరుగు తాయని తెలిపారు. అథ్లెటిక్స్‌లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ఇవ్వడంతోపాటు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని తెలిపారు. హాజరయ్యే క్రీడాకారులు ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల జాబితా వెనుక వైపు అడ్మిషన్ నెంబర్, సంబంధిత కళాశాల ప్రిన్సిపల్ సంతకంతోపాటు స్టాంపు ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. మరిన్ని వివరాలకు 6300149397 సెల్ నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

అమరజీవికి నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ కోన రఘుపతి

ప్రజాశక్తి - బాపట్ల

అమరజీవి పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాలతోనే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఎంఎల్ఎ కోన రఘుపతి అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జమ్ములపాలెం ఫ్లై ఓవర్ ప్రక్కనగల అమరజీవి విగ్రహానికి ఆయన ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులతో కలిసి నివాళు లర్పించారు. ప్రత్యేక రాష్ట్రం కొరకు 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం నవంబర్1న ఆవిర్భవించిందని అన్నారు. కార్యక్రమంలో కొత్తమాసు సత్యనారాయణ, కోళ్లపూడి సురేష్, బుర్లె అనిల్, కోళ్లపూడి ఉపేంద్రగుప్తా, వక్కలగడ్డ అఖిల్, విష్ణు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : మండలంలోని ఇడుపులపాడు విద్యా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి హెచ్ఎం పిడపర్తి పేరిరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ తో దేశంలో బాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని అన్నారు. తొలి బాషాప్రయుక్త రాష్ట్రం మనదేనని అన్నారు. 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని అన్నారు. అనంతరం తెలంగాణ జిల్లాలను కలిపి 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పాటైందని చెప్పారు. పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

రేపల్లె : ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆర్డిఓ హేల షారోన్ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి తన కార్యాలయంలో బుధవారం నివాళులర్పించారు. పోరాటాల ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తొలి బాషా ప్రయుక్త రాష్ట్రమని అన్నారు. ఒకప్పుడు మద్రాస్ రాష్ట్రంలో తెలుగు వాళ్ల భాగమై ఉండేవారని అన్నారు.

చీరాల : అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని టిడిపి ఇంచార్జ్ ఎంఎం కొండయ్య అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ముక్కోణం పార్కులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, కొండ్రు రత్నబాబు, ఉసురుపాటి సురేష్, దగ్గుబాటి వెంకటరావు, నరాల తిరుపతి రాయుడు, అంగిరేకుల వెంకటేశ్వరరావు, తేల్లప్రోలు నాగేశ్వరరావు, లావేటి శ్రీనివాస తేజ, దుడ్డు శామ్యూల్, కౌతరపు జనార్ధనరావు, విష్ణుమొలకల మధుబాబు, శింగరేసు కాళిదాసు, విస్సకోట జగదీష్, కోసూరి శ్రీనివాస్, పృధ్వి రామారావు పాల్గొన్నారు.

చీరాలలో పొట్టి శ్రీరాములుకు నివాళి అర్పిస్తున్న కొండయ్య

అమరజీవికి నివాళి అర్పిస్తున్న చెరుకుపల్లి తహశీల్దారు

పంగులూరు : రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని ఎంపిడిఒ బి రామాంజనేయులు అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఈఓఆర్డి రాంబాబు, పంచాయతీరాజ్ ఏఈ రాంకుమార్, సూపర్డెంట్ రమేష్ బాబు, సీనియర్ అసిస్టెంట్లు వేణుగోపాల్, పంగులూరు పంచాయతీ సెక్రెటరీ సునీత, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

చెరుకుపల్లి : ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ బి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సంత బజార్లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, వివిధ పార్టీల నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కనగాల, రాజోలు గ్రామాలలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ కారకులు పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు, విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు.

ఈ-శ్రమ్ కార్డులు పొందాలి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

అసంఘటిత రంగ కార్మికులు ఈ శ్రమ్ కార్డు పొందాలని కార్మిక శాఖ జిల్లా అధికారి డీవి శివప్రసాద్ కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ లేని 16నుంచి 59సంవత్సరాల మధ్య వయసున్న కార్మికులు ఈ కార్డు పొందటానికి అర్హులని తెలిపారు. ఈ కార్డు పొందాలంటే సీఎస్‌సీ సెంటర్ నుంచి గానీ, కార్మిక శాఖ కార్యాలయం నందు కానీ ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ పొందు పరచాలని అన్నారు. సంబంధిత పత్రాలు అందచేసి పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్డులు ఉన్నట్లైతే ప్రమాద వశాత్తు మృతి చెందితే రూ.2లక్షలు, ప్రమాదంలో పాక్షిక అంగ వైకల్యం పొందితే రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తారని తెలిపారు. సామాజిక భద్రత, ఇతర సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్మికులకు ఇతర రాష్ట్రాలలో రేషన్ కార్డు ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో మీరు నివసిస్తున్న ప్రదేశంలో రేషన్ పొందటానికి జాతీయ ఆహార భద్రతా చట్టం ద్వారా సదుపాయం కల్పించినట్లు పేర్కొన్నారు. వలస కార్మికులకు ఈ రాష్ట్రంలో నివసిస్తున్న ప్రాంతంలో రేషన్ కార్డు పొందే ఏర్పాటు ఉంటుందని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల సమయంలో ప్రభుత్వ ఆర్థిక సాయం పొందవచ్చని అన్నారు. మరిన్ని వివరాలకు కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. సందేహాల నివృత్తి కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పైన తెలిపిన క్లైమ్స్ 2021 ఆగష్టు 24 నుండి 2022మార్చి 31వరకు రుసుము విడుదలకు హెల్ప్ డెస్క్ నందు సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9550444380, 800332866 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎన్‌డిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన

- లంక గ్రామాల్లో తరచూ ప్రకృతి విపత్తులు
- ప్రజలను రక్షించడంపై విద్యార్థులకు సూచనలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పెసర్లంక డీకే జెడ్‌పి ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ విపత్తుల నివారణ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఎన్‌డిఆర్ఎఫ్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ వివిధ అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. విజయవాడ 10వ బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో వరదలు, విపత్తులు, అగ్నిప్రమాదం వంటి సంఘటనలు జరిగిన సమయంలో ప్రజలు తమను తాము ఏ విధంగా రక్షించుకోవాలో వివరంగా చేసి చూపించారు. ఈ విధానం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ ప్రాంతంలో ఏదో సమయంలో కృష్ణా నదికి వరదల సంభవిస్తూ ఉంటాయని అన్నారు. దాని దృష్ట్యా ఎన్డిఆర్ఎఫ్ సూచనలు, సలహాలు పాటించాలని అన్నారు. పెసర్లంక, పెదలంక, చింతమోటు తదితర గ్రామాల నుండి ప్రజలు, మహిళలు తిలకించారు. పాఠశాల విద్యార్థులతో కొన్ని రకాల ఆపత్కాల నివారణ అంశాలను చేయించారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉదయ భాస్కర్, ఎంపీపీ లలిత కుమారి, సర్పంచులు వేములపల్లి వెంకటేశ్వరరావు, గుమ్మడి శంకర్రావు, వేములపల్లి రంజిత, ఎంపీటీసీ నన్నేపాముల చంటి, తహశీల్దారు డి వెంకటేశ్వరరావు, ఎంపీడీఒ గుమ్మా చంద్రశేఖర్, వీఆర్ఒ మంద్రు జకరయ్య, కార్యదర్శి పుష్పలత పాల్గొన్నారు.

సదస్సులో అవగాహన కల్పిస్తున్న ఎన్టీఆర్ఎఫ్ ప్రదీప్

బిఎల్ఓలతో సమీక్ష సమావేశంలో తహశీల్దారు

బిఎల్ఓలతో తహశీల్దార్ సమీక్ష

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక తహశీల్దారు కార్యాలయము నందు బిఎల్ఓలు, సూపర్వైజర్లలకు ఎస్ఎస్ఆర్-2024పై సమీక్ష సమావేశం బుదవారం నిర్వహించారు. సమావేశంలో అందరు బిఎల్ఓలకు ఫారం-6, ఫారం-7, ఫారం-8 అప్లికేషన్స్ గురించి వివరించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు ప్రకారం ఈనెల 4, 5తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ చేస్తున్నారని అన్నారు. ఈ రెండు రోజుల పాటు బిఎల్ఓలు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉండి ఫారం-6, 7, 8అప్లికేషన్లు స్వీకరించాలని అన్నారు. సమావేశంలో తహశీల్దారు పి బ్రహ్మయ్య, బిఎల్ఓలు, సూపర్వైజరులు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతు సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం మండల కమిటీ సమావేశం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో అన్నెం ఆదెయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. రబీపైనే ఆధారపడిన ప్రాంతం అయినందున అందులో వర్షాలు లేక విత్తనాలు వేసే పరిస్థితి లేదని అన్నారు. తొలకరిలో వేసిన మిర్చి ఎండిపోయే పరిస్థితిలో ఉందని అన్నారు. సాగరు నీరు రాక, వర్షాలు లేక ఇబ్బంది పడే పరిస్థితిల్లో రైతులు ఉన్నారని అన్నారు. వ్యవసాయ కూలీలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈనెల 6న తహశీల్దారు కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో రైతులంతా పాల్గొనాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు, బాచిన కోటేశ్వరరావు, యర్రం గోవిందరెడ్డి, నార్నె సింగయ్య, చిలుకూరి శ్రీనివాసరావు, బండి సాంబయ్య, రావి బ్రహ్మం పాల్గొన్నారు.

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణీ మృతి

- రోగుల పట్ల సిబ్బంది దురుసుతనం
- నర్సులే కాన్పు చేయడంతో నిండు ప్రాణం బలి
- కాన్పు సమయంలో లేని డాక్టర్లు
- ప్రవేటు క్లినిక్లు నడుపుతున్న ప్రభుత్వ వైద్యులు

మృతి చెందిన గర్భిణీ శీలం మెర్సిరాణి (19) (ఫైల్‌ఫోటో)

ప్రజాశక్తి - అద్దంకి

వైద్యుల నిర్లక్ష్యంతో గర్భిణీ మృతి చెందిన ఘటన స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకుంది. డాక్టర్లు చేయాల్సిన వైద్యం నర్సులు చేసిన కారణంగానే తమ బిడ్డ మృతి చెందినదని మృతురాలి బంధులు ఆరోపించారు. పట్టణానికి అతి సమీపంలోని ఒక గ్రామం నుండి కాన్పు నిమిత్తం శీలం మెర్సీ రాణి (19)ని మొదటి కాన్పుకు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. కాన్పు నొప్పులతో భాధ పడుతూ ఉదయం నుండి సాయంత్రం ఆరు గంటల వరకు బాధలు పడింది. ఆతర్వాత కాన్పు అయ్యింది. కాన్పు సమయంలో పేషంట్ పరస్థితి బాగాలేదని, స్వయంగా వచ్చి రోగుని పరిశీలించాలని డాక్టర్ వాహిలా చౌదరికి నర్సులు చెప్పారు. తాను రాకపోగా ఫోనులో సలహాలు చెప్పగా నర్సులే కాన్పు చేశారు. ఆ సమయంలో ఎక్కవగా రక్తస్రావం కావడంతో ఆమె మృతి చెందారు. సాయంత్రం ఆరు గంటలకు కాన్పు జరిగితే రాత్రి తొమ్మిది గంటలకు డాక్టర్ వాహిలా చౌదరి వచ్చి చూసి చనిపోయిందని తెలుసుకొని ఆక్సిజన్, సెలైన్ పెట్టి (మృతదేహానికి వైద్యం చేయడం) అంబులెన్సులో ఒంగోలు రిమ్స్‌కు పంపారు. ఒంగోలులో డాక్టర్ పరిశీలించి అక్కడికి రాక ముందే చనిపోయిందని నిర్ధారించారు. చనిపోయిన శీలం మెర్సీ రాణి మృతదేహాన్ని అద్దంకి తీసుకువచ్చారు. అంబులెన్సు వెంట కార్‌లో డాక్టర్ వాహిలా చౌదరి, ఆమె భర్త ఒంగోలు వెళ్లి రిమ్స్‌కు వచ్చారు. కేవలం ఆన్ డ్యూటీ డాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం పోయిందని మృతురాలి బంధువులు ఆరోపించారు.

ఒంగోలు రిమ్స్‌లో పురిటి బిడ్డ

నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేసి సమగ్రంగా విచారణ చేసి డాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నక్కా కాంతారావు డిమాండ్ చేశారు. డాక్టర్ లైసెన్స్ రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తన సొంత వైద్య శాలలో వైద్యం చేస్తూ ప్రభుత్వవైద్య శాలలో రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గతంలో కూడా ఆమెపై పిర్యాదులు చేశారు. మెర్సీ రాణి మృతదేహాన్ని ఒంగోలు తీసుకుని వెళ్లి అక్కడ రూ.2లక్షలు ఇస్తానని భేరం పెట్టిన డాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాద్యతలు స్వీకరిస్తున్న పిఆర్‌ఆర్‌డి ఇఇ శివరాంప్రసాద్

పిఆర్‌ఆర్‌డి ఇఇగా శివరాంప్రసాద్

ప్రజాశక్తి - సంతమాగులూరు

పీఆర్‌ఆర్‌డి మండల ఇఇగా ఎన్ శివరాం ప్రసాద్ బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన నియామక పత్రాన్ని కార్యాలయ సూపరిండెంట్ మంగతాయారుకు అందజేశారు. పర్చూరు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగంలో క్వాలిటీ కంట్రోలర్‌గా పని చేస్తూ పదోన్నతిపై ఈఇగా నియమితులయ్యారు. అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

విద్యుత్ అంతరాయం కలిగిస్తున్న పంగులూరు సబ్‌స్టేషన్

సిబ్బంది కొరతతో విద్యుత్ కష్టాలు

ప్రజాశక్తి - పంగులూరు

రోజురోజుకు విద్యుత్తుతో ప్రజల అవసరాలు పెరుగుతూ ఉన్నాయి. సిబ్బంది కొరతతో అనేక సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానం పెరిగినా సిబ్బంది కొరత అవసరాలను తీర్చలేక పోతుంది. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజల అవసరాలు తీరటం లేదనే విమర్శ ఉంది. అందుకు పంగులూరు మండలమే ఉదాహరణ. మండలంలోని పంగులూరు, ముప్పవరం, రామకూరు గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఉన్నాయి. వీటి కింద 13ఫీడర్లు ఉన్నాయి. మండలంలోని 21గ్రామాల్లో 15వేల విద్యుత్ కలెక్షన్లు, 2200 వ్యవసాయ కలెక్షన్లు ఉన్నాయి. సుమారు మూడు మెగా వాట్స్ విద్యుత్తు ఇక్కడ వినియోగంలో ఉంటుంది. అయితే సిబ్బంది లోటు కారణంగా ప్రతిరోజు ఏదో ఒక సమస్య తలెత్తుతానే ఉంది. ఒకచోట ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోవడం, ఒకచోట ట్రిప్ అవ్వటం, మరోచోట తీగలు తెగిపోవడం, చెట్లు విరిగి తీగలపై పడటం తద్వారా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. ఈ సమయాల్లో తగినంత మంది సిబ్బంది లేకపోవడం వలన సమస్యలు తీవ్రమవుతున్నాయి. ప్రజల నుండి అసహనం ఎదురవుతుంది. వ్యవసాయ పంటలకు 9గంటలు విద్యుత్ సరఫరా చేయలేకపోతున్నారు. అనేక సందర్భాల్లో రైతులు తమ పంటలు ఎండిపోతున్నాయని ఆందోళనలు చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు సకాలంలో కరెంటు ఇవ్వలేకపోతున్నారు. దీనంతటికీ సిబ్బంది కొరతే కారణమనేది స్పష్టంగా కనిపిస్తుంది. మండలంలోని 13ఫీడర్లలో 16మంది సిబ్బంది కావలసి ఉండగా కేవలం ఏడుగురు మాత్రమే పనిచేస్తున్నారు. ఒక్కొక్కరూ నాలుగు, ఐదు గ్రామాలు చొప్పున బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీనివలన ఆయా గ్రామాలకు న్యాయం చేయలేక పోతున్నారని ప్రజలు చెబుతున్నారు. మండలంలోని రామకూరు, కొండమూరు, కొండ మంజులూరు, కోటపాడు, జనకవరం, తూర్పు తక్కెళ్ళపాడు, తూర్పు కొప్పెరపాడు, అలవలపాడు, చందలూరు, నూజిల్లపల్లి, ఆరికట్ల వారి పాలెం, బూదవాడ, చిన్నమల్లవరం, కళ్ళంవారి పాలెం లైన్లకు ఫీల్డ్ స్టాఫ్ లేకపోవడంతో ఆ లైనుల్లో నిరంతరం సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఉన్నతాధికారులు ఇప్పటికైనా సమస్యను గుర్తించి సిబ్బందిని పెంచి ప్రజల ఇబ్బందులు పరిష్కరించాలని కోరుతున్నారు.

కాలువల నిర్మాణం చేపట్టాలి : టిడిపి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

టిడిపి ఆధ్వర్యంలో 4వ విడత పోరుబాట బుధవారం నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో గల అల్లూరు కాలువ కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా సాయి బాబా మాట్లాడుతూ భట్టిప్రోలు బస్టాండ్ సెంటర్ నుండి అల్లూరు కాలువ రెండు వైపులా రిటైర్నింగ్ వాల్ నిర్మించేందుకు గత టిడిపి ప్రభుత్వంలో రూ.2.03కోటల నిధులు మంజూరైతే ఆ నిధులను వినియోగించేందుకు ఎన్నికల సమయం అడ్డురావడంతో నిలిచాయని అన్నారు. స్థానిక ఎస్టీ కాలనీ వెనుక ఉన్న మురుగు నీటిని బయటకు మళ్ళించేందుకుగాను ఆనాడే రూ.50లక్షల వ్యయంతో వెల్లటూరు ఛానల్ కిందగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టి దీనిని అప్పటివరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారిలో పైపులను తొలగించింది. కాంక్రీట్ వాళ్ళతో స్లాబ్ కల్వర్టు నిర్మాణం చేపట్టామన్నారు. అల్లూరు కాలువ కట్టపై సుమారు 200మీటర్ల వరకు గిరిజనులు నివసిస్తున్నారని అన్నారు. వర్షాలతో అధిక మురుగు సమయంలో కాలువ కట్ట కోతకు గురై గిరిజనుల నివాస గృహాల్లోకి మురుగు వస్తుండటంతో దానిని పరిశీలించిన అప్పటి మంత్రి నక్కా ఆనందబాబు చొరవతో రిటర్నింగ్ వాల్‌కు నిధులు మంజూరు చేయించామన్నారు. కానీ నేటి పాలకులు, ప్రస్తుత సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున అభివృద్ధి చేయాల్సింది పోయి వాటిని గాలికి వదిలేశారని ఆరోపించారు. మంత్రి నాగార్జున గెలిచిన నాలుగున్నర ఏళ్లలో భట్టిప్రోలులో ఒక్క ఇటుక రాయి కూడా అభివృద్ధి పనులకువేసిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజా సమస్యలను వదిలేసి ప్రతిపక్షాలను తిట్టించడం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించడం, ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టించటం వంటి చర్యలు తప్ప ఎక్కడ అభివృద్ధి లేదని అన్నారు. ఇప్పటికైనా నాగార్జున స్పందించి అభివృద్ధి పనులు చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ కార్యదర్శి కుక్కల వెంకటేశ్వరరావు, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, మైనార్టీ సెల్ నాయకులు సిరాజుద్దీన్, ఎస్సీ సెల్ నాయకులు కనపర్తి సుందర్రావు, ఎడ్ల జయశీలరావు, టిడిపి మండల కార్యదర్శి వాకా శేషుబాబు, మాజీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మురుగు కాల్వలు పరిశీలిస్తున్న టిడిపి నేత సాయిబాబు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి కొండయ్య

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

ప్రజాశక్తి - చీరాల

టిడిపితోనే ప్రతి ఒక్కరికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక 10వ వార్డులో ఆయన ఇంటింటికి భవిష్యత్ గ్యారెంటీ టిడిపి పథకాలను వివరిస్తూ ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి ప్రభుత్వం వస్తేనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని, తమ జీవితాలు బాగు పడతాయని మహిళలు అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తికొండ వెంకయ్య, టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ్రు రత్నబాబు, ఐటీడీపీ ప్రెసిడెంట్ బిట్రా చైతన్య కుమార్, సీనియర్ నాయకులు నరాల తిరుపతి రాయుడు, అవ్వారు సాంబయ్య, విష్ణుమొలకల మధుబాబు, దగ్గుబాటి వెంకట రావు, కౌతరపు జనార్ధనరావు, దగ్గుబాటి వెంకటరావు, బిసి సెల్ అధ్యక్షులు అంగిరేకుల వెంకటేశ్వరరావు, విన్నకోట జగదీష్, తోట సాంబశివరావు, పృధ్వి రామారావు, కోసూరి శ్రీనివాస్, గుంటూరు మల్లిఖార్జున పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదాలు

- రహదారిపై వరుస ప్రమాదాలు
- పట్టించుకోని అధికారులు
- అసంపూర్తి రోడ్డులోనే ప్రయాణాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రకాశం జిల్లా త్రోవగుంట నుండి తూర్పుగోదావరి జిల్లా కత్తిపూడి వరకు నిర్మించిన 216జాతీయ రహదారిపై నిరంతరం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ రహదారి పూర్తిస్థాయిలో వాహనాల రాకపోకలకు సిద్ధం కాలేదు. భట్టిప్రోలు సమీపంలోని సురేపల్లి వద్ద రైల్వే ట్రాక్‌పై బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతూనే ఉంది. అయినప్పటికీ ఈ రహదారిలో అనుమతి లేకుండా ప్రయాణించే వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. బ్రిజ్జి నిర్మాణం జరుగుతున్న దృష్ట్యా మండలంలోని కన్నెగంటి వారి పాలెం, వరికూటివారిపాలెం గ్రామాల మధ్య జాతీయ రహదారిపై రాకపోకలకు అడ్డుగా రహదారి నిర్మాణదారులు లారీలు కొద్ది మట్టిని అడ్డు పోశారు. అయినప్పటికీ కొందరు వాహనదారులు పెనుమూడి మీదగా కృష్ణా జిల్లా వెళ్లేందుకు దగ్గర మార్గంగా ఈ జాతీయ రహదారిపైనే ప్రయాణిస్తున్నారు. అడ్డుగా పోసిన మట్టిపై వాహనం ఎక్కి దిగే క్రమంలో ఎదురుగా వస్తున్న వాహనం కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి పనులు పూర్తి కాలేదని, వాహనాల రాకపోకలు నియంత్రించేందుకు అడ్డుకట్ట వేసినప్పటికీ ఎవరికివారు ఇదే రహదారిపై ప్రయాణించే క్రమంలో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. అయినప్పటికీ రాకపోకలు మాత్రం ఆగటం లేదు. బుధవారం ఉదయం అడ్డు పోసిన మట్టిపై ఎక్కి దిగుతున్న లారీని గమనించని ఓ ఒకరు లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్‌తో పాటు మరికొందరికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. రహదా నిర్మాణం పూర్తయ్యేంత వరకు ఎలాంటి వాహనాల రాకపోకలు జరగరాదని సంబంధిత అధికారులు సూచిస్తున్నారు.

అసంపూర్తిగా ఉన్న రోడ్డులో ప్రమాదానికి గురైన కారు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఆనందబాబు

ఓటర్ల జాబితాను పరిశీలించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు (వేమూరు)

టీడీపీ నియోజకవర్గ స్థాయి సమావేశం తెనాలి టిడిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన నూతన ఓటర్ల జాబితాను క్లస్టర్, బూతు స్థాయి ఇన్చార్జులు తీసుకుని పరిశీలించాలని కోరారు. ప్రతి ఒక్కరి ఓటును సరిచూడాలని అన్నారు. ఓట్లు కచ్చితంగా ఉన్నాయా లేక తొలగించబడ్డాయో చూసుకొని తిరిగి వాటిని మరో మారు ఓట్లు కొరకు దరఖాస్తులు చేయించాలని సూచించారు. తొలుత ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూరుగుంట్ల సాయిబాబా, టిడిపి కన్వీనర్ వాకా శేషుబాబు, కొల్లూరు కన్వీనర్ పైనేను మురళీకృష్ణ, కనగాల మధుసూదనప్రసాద్, నాయకులు వై కరుణ శ్రీనివాసరావు, బట్టు మల్లికార్జునరావు, జయసిలరావు, సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

పొట్టిశ్రీరాములు త్యాగం స్ఫూరిదాయకం

మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆంధ్ర రాష్ట్ర అవతరణ సాధనకు అమర జీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగనిరతి అజరామరంగా తెలుగువారి గుండెల్లో నిలిచి పోతుందని, ఆయన త్యాగం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం బాపట్ల కలెక్టరేట్ ఆవరణ లోని పోలీస్ కవాతు మైదానంలో బుధవారం జరిగింది. రాష్ట్ర మంత్రి నాగార్జున జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవవందనం స్వీకరించారు. వేడుకల ప్రారంభ సూచికగా మంత్రి నాగార్జున జ్యోతిని వెలిగించారు. వేదికపై ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి మంత్రి నాగార్జున, ప్రజాప్రతినిధులు, అధికారులు పుష్పమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి వాయిద్యాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. మంత్రి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. నరసాయపాలెం డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినిలు, చీరాల కె.జి.బి.వి విద్యార్థినిలు, చీరాల విద్యార్థిని జి.తన్మయి సంప్రదాయ, జానపద నత్యప్రదర్శనలు సభికులను విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఏ.పి లెజిస్లేటివ్ చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, జిల్లా ఎస్.పి వకుల్ జిందాల్, జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్.శ్రీధర్, అదనపు ఎస్.పి పి.మహేష్, పాల్గొన్నారు.

అమరజీవి స్ఫూర్తితో అభివృద్ధి

ఒంగోలు కలెక్టరేట్: పొట్టి శ్రీరాములు పోరాట స్ఫూర్తితో జిల్లాను అన్ని విధాలుగా అభివద్ధి పథంలో నడిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. బుధవారం 68వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని. పురస్కరించుకుని స్థానిక సి. వి. ఎస్. రీడింగ్ రూమ్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఒంగోలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ. ఎస్‌పి మలికా గర్గ్, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాతతో కలిసి ఆయన పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ప్రకాశం భవనంలో జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఉన్న ప్రకాశం పంతులు విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్, సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ పాల్గొన్నారు.

నెర్రెలిస్తున్న పంట భూములు

- మూడు నెలలుగా సరైన వర్షాలు పడక రైతుల ఇక్కట్లు
- సరాసరి వర్షపాతాన్ని లెక్కలోకి తీసుకుంటున్న వ్యవసాయ శాఖ
- ఖరీఫ్‌లో తగ్గిపోయిన సాగు విస్తీర్ణం
- దిక్కుతోచని స్థితిలో జిల్లా రైతాంగం

నీరు లేక నెర్రెలిచ్చిన వరి పైరు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో మూడు నెలలుగా సరైన వర్షాలు పడక రైతులు ఇక్కట్ల పాలవుతున్నారు. నేటికి కూడా పంటలకు సరిపడా వర్షాలు పడని కారణంగా రబీపై కూడా రైతులు ఆశలు వదులుకుంటున్నారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి.. సక్రమంగా వర్షాలు కురవకపోవడంతో జలాశయాలు నిండక జిల్లాలో మాగాణి సాగుకు ప్రధాన వనరుగా ఉన్న కొమ్మమూరు కాలువకు సరిపడా నీరు రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుచూపుతో వ్యవహరించలేదు. అటు పులిచింతల, ఇటు పట్టిసీమ నుంచి సాగునీరు రప్పించడంతో విఫలమైంది. దీంతో జిల్లాలో ఖరీఫ్‌లో లక్షా 9 వేలా 169 హెక్టార్లకు గానూ 86,385 హెక్టార్లలో మాత్రమే వరిపైరు సాగయింది. మొత్తంగా ఖరీఫ్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 1,53,136 హెక్టార్లు కాగా 1,07,316 హెక్టార్లలో మాత్రమే పంటల సాగు సాధ్యపడింది. 45,820 హెక్టార్లలో పంటల సాగు నిలిచిపోయింది. రబీ సీజన్ ప్రారంభం అయినప్పటికీ వర్షాలు కురిసే జాడ కనిపించకపోవడంతో రబీపై కూడా రైతులు ఆశలు వదులుకుంటున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది. రబీలో సాధారణ సాగు విస్తీర్ణం 1,56,607 హెక్టార్లు కాగా ఇప్పటివరకు అరకొరగానే పంటల సాగు జరుగుతుంది. వర్షాలు కురవక ఆరుతడి పంటలకు కూడా నీరు లభించే ఆశలు లేకపోవడంతో జిల్లా రైతాంగం మిర్చి, పత్తి, పొగాకు లాంటి మెట్ట పంటల సాగుకు కూడా సందేహిస్తున్నారు. ఇప్పటికే కొద్దిప్రాంతంలో మెట్ట పంటలు సాగు చేసిన రైతులు ఆరుతడికి కూడా నీరు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు.

జిల్లాలో గడచిన మూడు నెల్లో సాగర్ కాలువ పరిధిలో ఉన్న అద్దంకి, సంతమాగులూరు, బల్లికురవ, ఇంకొల్లు, కొరిశపాడు, పంగులూరు మండలాల్లో వరి నాట్లు వేయడం వీలుకాలేదు. మరోవైపు కొమ్మమూరు కాలువ పరిధిలో కారంచేడు, చీరాల, వేటపాలెం, చిన గంజాం మండలాల్లోని మాగాణి భూములకు నీరందక వరి సేద్యం నిలిచిపోయింది. ఈ మండలాల్లో వర్షపాతం కూడా కనిష్ట స్థితికి చేరింది. సగటు వర్షపాతం సరిపోతున్నప్పటికీ పంటలకు అవసరం అయిన మూడు నెల్లో వర్షాలు లేవు. దీంతో జిల్లాలో మెట్ట ప్రాంతాలుగా ఉన్న పర్చూరు, ఇంకొల్లు, మార్టూరు, యద్దనపూడి, జె.పంగులూరు, బల్లికురవ మండలాల్లో కూడా పంటల సాగు ఆశించినంతగా లేదు. వాణిజ్య పంటలైన పత్తి, పొగాకు, మిరప పంటల సాగు నిలిచిపోయింది. జిల్లాలోని రేపల్లే, బట్టిప్రోలు ప్రాంతాల్లో వరి పైరుకు సరిపడా వర్షాలు పడక, కాలువ ద్వారా సక్రమంగా నీరు రాక రైతులు వరి పంటను రక్షించుకునే ప్రయత్నాల్లో ఉన్నారు. ఈ కారణంగా జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం తగ్గిపోవడంతో పాటు, దిగుబడులు లేక దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు తమ పెట్టుబడులు కోల్పోవడంతో పాటు అప్పుల పాలవుతున్నారు. కౌలురైతుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా ఉంది. జిల్లా ఇలాంటి పరిస్థితులు ఉంటే రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో జిల్లా నుంచి మండలాలు లేకపోవడం చూస్తే వ్యవసాయ శాఖ ఈ అంశంపై దృష్టి పెట్టినట్లు కనిపించడం లేదు. జిల్లాలో సగటు వర్షపాతాన్ని కొలమానంగా తీసుకుని జిల్లాలో నెలకొని ఉన్న వర్షాభావ పరిస్థితుల గురించి పట్టించుకోనట్లుగా ఉంది. జిల్లాలో మెట్ట సేద్యం నిలిచిపోవడంతో పాటు మాగాణి సేద్యం దిగుబడులు రైతులకు నష్టదాయకంగా ఉన్న నేపథ్యంలో ఈ అంశాన్ని జిల్లా వ్యవసాయ శాఖ, రాష్ట్రప్రభుత్వం తీవ్రమైన వ్యవసాయ లోటుగా గ్రహించి జిల్లాలో దుర్భిక్ష పరిస్థితులు ఉన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాల్సి ఉంది.

జిల్లాలో కరువు మండలాలను ప్రకటించాలి

సిహెచ్ గంగయ్య, సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో బాపట్ల జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా చేర్చలేదు. అద్దంకి నియోజకవర్గ పరిధిలో నాగార్జున సాగర్ కెనాల్ కింద నీరు లేక, వర్షాభావం వల్ల అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు, కొరిశపాడు, పంగులూరు, మార్టూరు మండలాల్లో రైతులు పంటలు సాగు చేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. దీంతో పాటు జిల్లాలో ఇంకొల్లు, పర్చూరు, యద్దనపూడి మండల్లాల్లో కూడా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులున్నాయి. ఈ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి. కరువు సహాయక చర్యలు చేపట్టాలి. ఉపాధి హామీ పథకంలో పనులు చేపట్టాలి. రైతుల రుణాలు మాఫీ చేయాలి.

యుద్ధ ప్రాతిపదికన

ఓటర్ల దరఖాస్తులను పరిష్కరించండి

కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పుల కోసం వచ్చిన దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ స్పష్టం చేశారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ, స్పెషల్ క్యాంపెయిన్ల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. బిఎల్‌ఒ ఏఈఆర్‌ఒ ఈఆర్‌ఒ లాగిన్స్‌లో ఓటర్ల జాబితా అప్‌డేట్ కాకపోవడం వంటి కారణాలతో జిల్లాలో మొత్తం 50.360 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లారు. కలెక్టర్ స్పందిస్తూ ఫారం-7, 8 లను ఈ నెల 10వ తేదీ లోపు పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఫారం-6 లను 15వ తేదీ లోపు క్లియర్ చేయాలని ఆదేశించారు. వలస, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు ప్రక్రియ ఒంగోలు నియోజకవర్గంలో చాలా నెమ్మదిగా జరుగుతున్నట్లు రాజకీయ పార్టీల ప్రతినిధులు చెప్పగా, ఈ నియోజకవర్గానికి సంబంధించిన ఇలాంటి అంశాలపై ఈ నెల 6వ తేదీ ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ ప్రకటించారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్‌పటేల్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసిపి ప్రతినిధి దామరాజు క్రాంతి కుమార్, కాంగ్రెస్ ప్రతినిధి ఎస్‌కె రసూల్, టిడిపి ప్రతినిధి కాలేషాబేగ్, స్వరూప్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

పూర్తయిన భవనాలు అప్పగించండి

ప్రభుత్వ ప్రాధాన్య భవన నిర్మాణాలు పూర్తయిన వెంటనే సంబంధిత శాఖలకు అప్పగించాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో ఈ నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా పంచాయతీరాజ్ ఈఈలు, డిఈలు, ఏఈలతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్య భవనాలైన సచివాలయాలు, ఆర్‌బికెలు హెల్త్ క్లినిక్స్‌ను నిర్దేశించిన గడువులోగా కచ్చితంగా పూర్తి చేయాలన్నారు. నిర్మాణాలలో ప్రతి 15 రోజులకు స్పష్టమైన పురోగతి కనిపించాలన్నారు. నిర్మాణాల పురోగతి తెలిపేలా ఫోటోలు తీసి పంపాలని ఆయన తెలిపారు. ఈ విషయంపై డిఈలు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించిన చోటకు ఈఈలు వెళ్లి, సమస్యను పరిష్కరించి నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ నిర్మాణాల పురోగతిలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్. పంచాయతీరాజ్ ఎస్ఈ. కొండయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గడువు లోపు పనులు పూర్తి చేయండి

జల జీవన్ మిషన్‌లో భాగంగా ఇంటింటికీ కుళాయి నిర్మాణ పనులు నిర్దిష్ట గడువులోగా కచ్చితంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో జలజీవన్ మిషన్ పనుల పురోగతిపై ఈఈ.లు, డిఈలు, ఏఈలతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే మూడు నెలలలోపు జలజీవన్ మిషన్‌కు సంబంధించిన అన్ని పనులను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో ట్రైనీ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్.ఈ. మర్దన్ అలీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పమిడి వెంకటరావు

'ప్రకాశం'ను కరువు జిల్లాగా ప్రకటించాలి

ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి కరువు నివారణ చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో రైతుసంఘం జిల్లా కమిటీ సమావేశం పెంట్యాల హనుమంతరావు అధ్యక్షతన బుధవారం జరిగింది. రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన కరువు జిల్లాల జాబితాలో ప్రకాశం జిల్లా లేకపోవటం ప్రభుత్వ గుడ్డితనాన్ని తెలుపుతుందని విమర్శించారు. పశ్చిమ ప్రాంతంలో కొన్ని గ్రామాలలో తాగటానికి నీరు లేదని, పశువులకు మేత లేదని, బోర్లు ఎండిపోయి సాగుచేసిన మిరప, పొగాకు వంటి పైర్లు ఎండిపోయాయన్నారు. ప్రభుత్వానికి జిల్లాలోని కరువు కనిపించకపోవటం దుర్మార్గమన్నారు. పశ్చిమ ప్రాంతంలో వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి అయి నీరు వదిలి ఉంటే ఎంతో ఉపయోగపడేదన్నారు. గుండ్లకమ్మకు గేటు పెట్టి నీరు నిలిపి ఉంటే ఆ ప్రాంతంలో ఒక తడి నీరు వచ్చేదన్నారు. ఇవన్నీ ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వ చేతగానితనాన్ని కప్పి పుచ్చుకోవటానికి కరువు ఏడు జిల్లాల్లోని 103 మండలాలకే పరిమితం చేసి ప్రకాశం జిల్లాను వదిలేశారన్నారు. దీనిని ప్రజలు క్షమించరని తెలిపారు. వర్షాలు లేక పొగాకు తోటలు వేయటం ఆపివేశారన్నారు. అరకొరగా వేసినవి కూడా ఎండిపోతున్నాయన్నారు. రైతు సంఘం ఇటీవల జరిపిన కరువు పర్యటనలో రైతులు కరువుతో పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారన్నారు. కరువు నివారణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా జుజ్జూరు జయంతి బాబును ఎన్నుకున్నారు. సమావేశంలో ఉపాధ్యక్షులు ఎస్‌కె మాబు, అబ్బూరి వెంకటేశ్వర్లు, పరిటాల ఏడుకొండలు, కొల్లూరి వెంకటేశ్వర్లు, కృష్ణమాచార్యులు, సందు వెంకటేశ్వర్లు, ఖాసిం సాహెబ్, కనపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.